


పాతసినిమాలకు సంబంధించిన విశేషాలు.. నటీనటుల గురించి, సినిమాల గురించి, సాంకేతిక నిపుణుల గురించి.. వగైరా..వగైరా. ప్రతినెలా ఓసారి అలనాటి సినీరంగంలోకి తొంగిచూద్దాం

# వర్ణచిత్రాలు
## మార్కస్ బార్ట్లీ
### (సినిమారంగం - 1955 జనవరి సంచిక నుంచి పునర్ముద్రణ)

ప్రప్రథమంగా మన దేశంలో (పెళ్ళిచేసి చూడు) గేవా కలర్ చిత్రం కోసం ప్రయత్నించినవారూ, గేవా కలర్ చిత్రాన్ని మనకందించినవారూ అయిన ప్రఖ్యాత కెమెరామాన్ మార్కస్ బార్ట్లీ టెక్నికల్ చిత్రాలు ఎలా తయారు చేస్తున్నారో, మన నిర్మాతలు ఇలాంటి చిత్రాలు ఎందుకు తీయ సంకల్పించడం లేదో మొదలైన విషయాలు ఈ వ్యాసంలో వ్రాసారు.



చలనచిత్ర యుగం ప్రారంభించిననాటినుండీ ఈనాటి వరకూ ఎన్నో మార్పులు జరిగాయి. తొలుత మూకీ చిత్రాలు బయల్దేరి, ఈనాడు టాకీలుగా మారాయి. అంతేకాదు. చిత్రాలలో వర్ణ చిత్రాలంటూ కూడా బయల్దేరాయి.ఈ వర్ణ చిత్రాలలో గేవా కలర్ చిత్రాలు, త్రివర్ణ చిత్రాలు ముఖ్యమైనవి. సినిమా స్కోపు, 3 – డి చిత్రాలు బయల్దేరడం, సినిమా పరిశ్రమ నానాటికి అభివృద్ధి చెందుతూ వుందనడానికి ఓ చక్కటి నిదర్శనం.

వర్ణచిత్రాలలో టెక్నికలర్, గేవా కలర్, అన్సోకో కలర్, పెరానియా కలర్, ఈస్ట్మెన్ కలర్, సినీ కలర్ ఆగ్ఫా కలర్ అని అనేక రకాలు కనిపెట్టబడివున్నాయి

వర్ణచిత్రాలు కనిపెట్టక మునుపు సాధారణ నలుపు తెలుపు ఫిలిముకు రంగులు పూసి వాటినే వర్ణచిత్రాలుగా ప్రదర్శిస్తూ వుండేవారు. కానీ ఇలా రంగులు పూసిన ఫిలింలు తెరమీద చక్కగా కనబడక అసహ్యంగా కూడా వుండేవి. చిత్రంలోని ప్రతి ఒక్క ఫిలింనుకూడా కుంచెతో రంగు పూయాలి ఇందుకు ఎంతో ఓర్పేగాక కాలయాపనకూడా జరుగుతూ వుండేది. ఇలా రంగు పూస్తున్నప్పుడు ఏమాత్రం పొరపాటు జరిగినా అవి ప్రదర్శిస్తున్నప్పుడు చూడ్డానికి చాలా అసహ్యంగా కనబడుతుంది.

సాధారణంగా నలుపు – తెలుపు ఫిలిం చూస్తున్న ప్రేక్షకులకు వర్ణచిత్రాలు ఎక్కువగా ఆకర్షించాయి. ఇందుకు కారణం ఈ చిత్రాలు చూడ్డానికి కనులపండగగానూ, ఆహ్లాదకరంగానూ ఉండడమే. ఈ వర్ణ చిత్రాలు బాగోలేకపోయినా అవి వర్ణ చిత్రాలు కాబట్టి ప్రజలు విరగబడి వీటిని చూస్తుంటారు. ఇలాగ చిత్రాలలో విలువలేక పోయినా ప్రజలచే ఆకర్షించబడుతున్న ఈ వర్ణ చిత్రాలు ఎలా కనిపెట్టబడ్డాయి? అని పలువురిలో ఆలోచనలు బయల్దేరాయి. కొందరు వర్ణ చిత్రాలను చూచి తమ కళ్ళను తామే నమ్మలేకపోతుండేవారు. ఈ చిత్రాలు కుంచెతో రంగు పూయపడిందేమో అని అనుకున్నవారుకూడా లేకపోలేదు. కానీ నిజానికి ఈ చిత్రాలు రంగుపూయబడ్డవికావు అని తెలిసినప్పుడు చాలామంది నమ్మలేకపోయారు.

వర్ణ చిత్రాలకు రంగులతో అవసరంలేకనే వాటంతటవే రంగు ఫిలింలుగా తయారుకావడానికి పాశ్చాత్య దేశాలలో ఒక క్రొత్తపద్ధతి కనిపెట్టబడింది. ఈ పద్ధతి కనిపెట్టిన క్రొత్తలో దీనిని ఎవరూ నమ్మలేకపోతుండేవారు.

వర్ణ చిత్రాలలో ప్రధమ స్థానాన్ని పొందగలిగినవి టెక్నికలర్ చిత్రాలు. సాధారణంగా నలుపు తెలుపు ఫిలిం చూస్తున్న ప్రేక్షకులకు వర్ణ చిత్రాలు ఎక్కువగా ఆకర్షించాయి. ఇందుకు కారణం ఈ చిత్రాలు బాగోలేకపోయినా అవి వర్ణ చిత్రాలు కాబట్టి ప్రజలు విరగబడి వీటిని చూస్తుంటారు. ఇలాగ చిత్రాలలో విలువలేకపోయినా ప్రజలచే ఆకర్షించబడుతున్న ఈ వర్ణ చిత్రాలు ఎలా కనిపెట్టబడ్డాయి? అని పలువురిలో ఆలోచనలు బయలుదేరాయి. కొందరు వర్ణ చిత్రాలను చూసి తమ కళ్ళను తామే నమ్మలేకపోతుండేవారు. ఈ చిత్రాలు కుంచెతో రంగు పూయపడిందేమో అని అనుకున్నవారు కూడా లేకపోలేదు. కానీ నిజానికి ఈ చిత్రాలు రంగు పూయబడ్డవికావు అని తెలిసినప్పుడు చాలామంది నమ్మలేకపోయారు.

వర్ణచిత్రాలకు రంగులతో అవసరంలేకనే వాటంతటవే రంగు ఫిలింలుగా తయారుకావడానికి పాశ్చాత్య దేశాలలో ఒక క్రొత్తపద్ధతి కనిపెట్టబడింది. ఈ పద్ధతి కనిపెట్టిన క్రొత్తలో దీనిని ఎవరూ నమ్మలేకపోతుండేవారు.

వర్ణ చిత్రాలలో ప్రధమ స్థానాన్ని పొందగలిగినవి టెక్నికలర్ చిత్రాలు సాధారణంగా మీరు టెక్నికలర్ చిత్రాలే ఎక్కువగా చూస్తుంటారు. ప్రస్తుత రోజుల్లో ఇలాంటి చిత్రాలను తయారు చేసే పద్ధతినే ఎక్కువగా అవలంబించబడుతూ

వుంది. టెక్నికలర్ చిత్రాలలో గల విశేషమేమిటంటే చిత్రంలోని పాత్రలు, వస్తువులూ ఏ రంగులో వుంటున్నాయో అదే రంగులు మనకు కనబడతాయి.

ప్రస్తుత రోజుల్లో ఇలాంటి చిత్రాలను తయారుచేసే పద్ధతినే ఎక్కువగా అవలంబించబడుతూ వుంది. టెక్నికలర్ చిత్రాలలోగల విశేషమేమిటంటే చిత్రంలోని పాత్రలు, వస్తువులూ ఏ రంగులో వుంటున్నాయో అదే రంగులు మనకు కనబడతాయి.

ఇక టెక్నికలర్ చిత్రాలు ఎలా తయారుచేస్తారు? ఆ పద్ధతులేవిటి? సాధారణ చిత్రాలు తీసే పద్ధతికీ, టెక్నికలర్ తీసే పద్ధతికీ గల బేధం ఏమిటి? అన్న విషయాలను గురించి విచారిద్దాం.

మీ చేతిలో వున్న 'సినిమారంగం' ముఖచిత్రంలో ఎన్నో రంగులు వున్నట్టుగా మీకు కనబడుతుంది. ఈ ముఖచిత్రం ఎలా తయారుచేయబడింది? ఇందులో ఎన్ని రంగులు వున్నాయి? మొదలైన విషయాలు గ్రహించగలిగితే టెక్నికలర్ చిత్రాలుకూడా ఎలా తయారుచేయబడుతున్నవో తేలిగ్గా తెలిసిపోతుంది. ఎందుచేతనంటే దీనికి టెక్నికలర్ చిత్రాలకు చాలాదగ్గర సంబంధం వుంది. 'సినిమారంగం' ముఖచిత్రంలో మూడురంగులున్నాయి. అవి పసుపు, ఎరుపు, నీలం. ఈ మూడు రంగులూ కలియడంచేత ఇంకా మరెన్నో రంగులు మనకి కనపడతాయి. కానీ ఇది త్రివర్ణ చిత్రమే. ఈ ముఖచిత్రం తయారుచేయడంలో మూడు బ్లాకులు అవసరం. ఒక బ్లాకు పసుపు, మరొక బ్లాకు ఎరుపు, ఇంకొక బ్లాకు నీలం రంగు అచ్చువేయడానికి ఉపకరిస్తుంది. మొట్టమొదట పసుపురంగు కాగితం మీద అచ్చు వేయబడుతుంది. ఆ తర్వాత ఎరుపురంగు అచ్చవుతుంది. దాని తర్వాత నీలం రంగు అచ్చు వేయబడుతుంది. ఇలా ఈ మూడు రంగులు అచ్చయిన తర్వాత ఈ చిత్రంలో మనం ఎన్నో రంగులు చూడగలుగుతాము. ఈ పద్దతే కలర్ ప్రింటింగులో ఆచరించబడుతూ వుంటుంది.

ఈ పద్దతే టెక్నికలర్ చిత్రాలలో కూడా ఆచరించబడుతూ వుంటుంది. దీనికి పసుపు, ఎరుపు, నీలం రంగులు ఉపయోగించడంలేదు. కానీ వీటికి బదులుగా, మెజంటా కలరు, పర్పుల్ కలరు, నయన్ అనే మూడురంగులు వాడబడతాయి. టెక్నికలర్‌కు ప్రత్యేక కెమేరా వుంటుంది. ఈ కెమేరాలో పైన చెప్పబడ్డ మూడురంగులకూ మూడు ప్రత్యేక లెన్సులు అమర్చబడి వుంటాయి. ఇవి ఒకొక్కటి ఒకొక్కరంగును ప్రింటు చేస్తుంది. ఇవి మూడూ ఒకే ఫిలి మీద ప్రింటు కావడంచేత పలువర్ణాలు ఏర్పడుతూ వుంటాయి. అందుచేత టెక్నికలర్ కూడా కలర్ ప్రింటింగ్‌లాంటిదే అని చెప్పవచ్చు.

టెక్నికలర్ ఫిలింలు కడగడంలో ఎక్కువ జాగ్రత్త వహించవలసి వుంటుంది. టెక్నికలర్ చిత్రంలో రంగులు మారకుండా ఏఏ చోట ఏఏరంగు వుంటుందో అదే రంగు అక్కడ కనబడుతుంది. ఒక చిత్రాన్ని టెక్నికలర్‌లో నిర్మించాలంటే ఇందుకు ప్రత్యేకమైన కెమేరాలున్నాయని ఇదివరకే చెప్పాను. ఈ కెమేరాలో మూడు నెగిటివ్ ఫిలింలు వుంటాయి. చిత్రంలోని రంగులు తెరమీద స్పష్టంగా కనబడడానికి సెట్టు మీద ప్రతి పాత్రా, ప్రతి వస్తువు యొక్క

రంగులూ, దానికి తగిన లైటు చక్కగానూ, ఎక్కువగానూ వుండాలి. టెక్నికలర్ చిత్రాలు తీయడం ఒక అసాధారణ ప్రయత్నమేగానీ, ఇవి పాశ్చాత్యదేశీయులకు సాధారణమైందే. ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి ఖర్చులు ఎక్కువేగాక అపార శ్రమకులోనుగావలసి వుంటుంది. ప్రేక్షకులు ఈ చిత్రాలు చూడడంలో ఎక్కువ ఆసక్తి చూపుతూవుండడంచేత, ప్రొడ్యూసర్లలో ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి ఎక్కువ ఉత్సాహం కలిగింది. ప్రేక్షకుల ప్రోత్సాహబలంతో నిర్మాతలు టెక్నికలర్ చిత్రాలు విరివిగా తయారు చేయడానికి పూనుకున్నారు. టెక్నికలర్‌లాగే గేవాకలర్ మొదలైన వర్ణ చిత్రాలు కూడా కనిపెట్టబడ్డాయి.

టెక్నికలర్ చిత్రాలు తీయడం కంటే గేవాకలర్ చిత్రాలు తీయడం చాలా సులభం. టెక్నికల్ కెమెరాలో మూడు నెగిటివ్‌లు వుంటాయి. కానీ గేవాకలర్ కెమెరాలో ఒకే నెగిటివ్ వుంటుంది. టెక్నికలర్ ఫిలిం కడిగే పద్ధతికీ గేవాకలర్ ఫిలిం కడిగే పద్ధతికీ చాలా భేధం వుంది. అమెరికాలో కొన్ని ఫిలిం కంపెనీలు ఎవరికి వారు కొన్ని రంగు చిత్రాలు కనిపెట్టుకున్నారు. వార్నర్ బ్రదర్స్‌వారు కనిపెట్టిన రంగు చిత్రాలకి వార్నర్ కలర్ అని పేరుపెట్టుకున్నారు .గేవర్టు కంపెనీ వారిచే కనిపెట్టబడినది గేవా కలర్. ఇలాంటివే మరికొన్ని కూడా వున్నాయి.

విదేశాలనుంచి వస్తున్న ఈ వర్ణ చిత్రాలు మన ప్రేక్షకుల, నిర్మాతల ఆదరాభిమానాలను ఎక్కువగా సంపాదించుకోగలిగాయి. ఇప్పుడిప్పుడే మన దేశంలో కూడా ఇలాంటి చిత్రాలపై వ్యామోహం కలుగుతూ వుంది. మన దేశంలోకూడా ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి మరికొన్ని సంవత్సరాలు పట్టవచ్చు. విదేశాలలో వర్ణ చిత్రాలు బయల్దేరి ఎన్నో ఏళ్ళు కావస్తున్నా, మనదేశంలో ఈనాటికీ ఇలాంటి చిత్రాలు నిర్మించకపోవడానికి కారణాలేమిటి?

ఇలాంటి వర్ణ చిత్రాలు నిర్మించడానికి తగిన సౌకర్యాలు మనదేశంలో లేకపోవటం కూడా ఇందుకు ఒక కారణమని చెప్పవచ్చు. ఇలాంటి చిత్ర నిర్మాణానికి ఎక్కువ పెట్టుబడి కూడా కావలసి వుంటుంది. సాహసించి ఏ నిర్మాత అయినా తగు పెట్టుబడితో ఇలాంటి చిత్రాలు తీసినా మన చిత్రాలకు మార్కెట్ లేదు కాబట్టి పెట్టుబడి అయినా వసూలు కావడానికి వీలుండదేమో.

టెక్నికలర్ చిత్ర నిర్మాణానికి టెక్నికలర్ కెమెరాలూ మనదేశంలో లేవు. బొంబాయిలో కొంతకాలం క్రిందట ఇలాంటి చిత్ర నిర్మాణానికి ప్రయత్నాలు కూడా జరిగాయి. ఈ చిత్ర నిర్మాణంలో సాధారణ చిత్ర నిర్మాణానికి వాడబడే లైటుకంటే ఎన్నోరెట్లు లైటు అధికంగా కావలసి వుంటుంది. శ్రమపడి టెక్నికలర్ చిత్రాలు తీసినా వాటిని కడగటానికి తగిన వసతులు మన దేశంలో లేవు. అంచేత వీటిని కడగడానికి ఏ లండనుకో పంపవలసి వుంటుంది.

ఒకసారి తీసిన ఒక సన్నివేశాన్ని కడిగిన తర్వాతగాని అందులోని లోటుపాట్లు తెలియవు. అంచేత టెక్నికలర్ ఫిలిం కడగటానికి విదేశాలకి పంపి తిరిగి అది వచ్చేంతవరకు ఆ ఫిలిం సన్నివేశాలకు సంబందించిన నటీనటులుగానీ, సెట్టుగాని అట్టే వుంచడానికి వీలులేదు. లండన్‌కు పంపిన ఫిలిం కడిగి అక్కడ్నుంచి ఇక్కడికి తిరిగి వచ్చేందుకు కనీసం

పదిరోజులైనా పడుతుంది. ఇంతకాలం సెట్టును తీసేయకుండా వుంచడానికి దానికి అయ్యే స్టూడియో అద్దెలు ఇచ్చుకోవలసి వుంటుంది. దీనివలన చిత్ర నిర్మాణంలో అనవసరపు ఖర్చులేగాక ఆలశ్యం కూడా అవుతుంది.

టెక్నికలర్ చిత్రాలు చాలా ఆకర్షణీయంగా వుండాలి. కాబట్టి ఈ చిత్రంలో వచ్చే పాత్రలు, సెట్ల యెడ అతి జాగ్రత్తగా శ్రద్ధ వహించి మేకప్ చేయడం రంగు వేయడం చాలా అవసరం. ఇందుకు ఎక్కువ ధనవ్యయం అవుతుంది. ఈ కారణాల చేతనే మన నిర్మాతలు ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి వెనుకంజ వేస్తున్నారని చెప్పవచ్చు.

అయితే మనదేశంలో ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి మరే విధమైన అవకాశాలు లేవా? అని మీరు నన్ను అడగవచ్చు. గేవాకలర్, ఈస్ట్ మన్ కలర్, ఆగ్ ఫా కలర్, పెరానియా కలర్ ఈ నాలుగూ మన భారతీయ ఆర్థిక పరిస్థితులకు తగినవి. వీటికి అయ్యే ఖర్చు సాధారణ చిత్రానికి అయ్యే ఖర్చుకంటే సుమారు రెండింతలే. అంచేత మన నిర్మాతలు ఇలాంటి చిత్రాలు నిర్మించడానికి పూనుకోవచ్చు.

'పెళ్ళిచేసి చూడు'లో ఒక రీలు గేవా కలరులో తయారుచేయబడింది. ఇది మీరు చూసే వుంటారు .ఇదే మన దేశంలో తొలి ప్రయత్నం. ఈ ఫిలిం ఇక్కడే కడిగించబడింది కూడా. గేవా కలర్ చిత్రాలు కడగడానికి మన దేశంలో వసతులున్నాయి. కానీ ఈస్ట్మెన్ కలర్లాంటి ఫిలింలు కడగడానికి మన దేశంలో వసతులు లేవు.

హిందీ చిత్రం 'ఆన్' టెక్నికలర్ చిత్రంగా ప్రదర్శింపబడింది. కానీ నిజానికి ఈ చిత్రం తాలూకు షూటింగులు టెక్నికలర్ పద్ధతిలో జరుపబడలేదు. ఈ చిత్రం 16 మిల్లీమీటర్ల కొడాక్రోం ఫిలింలో తయారుచేయబడి టెక్నికలర్ పద్ధతిలో కడిగించబడి ప్రింటు చేయబడింది. ఝూన్సీ -కీ - రాణి చిత్రం పుర్తిగా టెక్నికలర్ చిత్రమే. విదేశాలలో తయారు చేయబడుతున్న టెక్నికలర్ చిత్రాలకూ ఈ చిత్రానికి బేధం ఏమీలేదనే నా అభిప్రాయం. టెక్నికలర్ కెమెరా ఉపయోగించడానికి ప్రత్యేక శిక్షణ ఏమీ అవసరం లేదనే చెప్పవచ్చు.

చిత్ర పరిశ్రమలో ఎప్పటికప్పుడు జరుగుతున్న మార్పులను గ్రహించి మన చిత్ర నిర్మాతలు కూడా నూతనపోకడలతో చిత్రాలను నిర్మించి దిగజారిపోతున్న పరిశ్రమకు చేయూతనిచ్చి ప్రేక్షకులకు వర్ణచిత్రాల నందించి వారి ఆధరాభిమానాలను చూరగొనగలరని ఆశిస్తున్నాను.

Post your comments